గంజాయి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

దాడులు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

కొడంగల్, ఫిబ్రవరి 19: నాటు సారా, కల్తీకల్లు, గంజాయి వంటి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. బుధవారం బొంరాస్‌పేట మండలంలోని పాలబాయితండా, మేడిచెట్టుతండా, బోడబండతండా, బాపల్లి తండాల్లో ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో మొత్తంగా 160 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోబిషన్ ఎక్సైజ్ రంగారెడ్డి, డీపీఈవో వికారాబాద్ ఆదేశాల మేరకు ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి, డీటీఎఫ్ వికారాబాద్, ఎస్‌హెచ్‌వోలు కొడంగల్, పరిగి ఇన్‌స్పెక్టర్, సిబ్బంది కలిసి బొంరాస్‌పేట మండలంలో తండాల్లో దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో మొత్తంగా 160 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశామని, నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసిన, ప్రోత్సహించిన, తయారీకి ఉపయోగిచే వస్తువులు కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా, కల్తీ కల్లు, అక్రమ మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలు కొనసాగిస్తే వెంటనే కొడంగల్ ఎక్సైజ్ సీఐ 8712658751 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి సమాచారాన్ని అందించాలని కోరారు. వివరాలు అందించిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు.

నేటి నుంచి పోలేపల్లి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

• శుక్రవారం సిడె, శనివారం రథోత్సవం • ఏర్పాట్లు పూర్తి చేసిన జాతర కమిటీ

పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం, ఎల్లమ్మ దేవత

కొడంగల్, ఫిబ్రవరి 19: దుద్యాల మండలంలోని పోలేపల్లి గ్రామంలో వెలసిన ఎల్లమ్మ దేవత బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. జిల్లాలో గ్రామ దేవతలకు నిర్వహించే జాతరలో ఇదే పెద్దది. కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా భాసిల్లుతూ, కోరిన కోరికలు తీర్చే దేవతగా ఎల్లమ్మ తల్లి ఈ ప్రాంతంలో ప్రసిద్ధి. జాతరకు తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారు. జాతరలో ప్రధాన ఘట్టమైన సిడె కార్యక్రమం 20వ తేదీ శుక్రవారం జరుగుతుంది. ఈ సిడెను తిలకించడానికి సుమారు లక్షన్నర మందికి పైగా భక్తులు హాజరవుతారు. జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాలయ కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు, మేనేజరు రాజేందర్‌రెడ్డి తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి వారు పరిగి, తాండూరు, నారాయణపేట డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు. ఉత్సవాలు గురువారం రాత్రి పల్లకీ సేవతో ప్రారంభమవుతాయి. పోలేపల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం నుంచి అమ్మవారి ఉత్సవాన్ని పల్లకీలో ఉంచి రాత్రి ఊరేగింపుగా జాతర ప్రాంగణంలోని ప్రధాన దేవాలయానికి తీసుకురాడంతో ఉత్సవాలు అధికారికంగా ప్రారంభమవుతాయి. ఎల్లమ్మ జాతరలో ప్రధాన ఘట్టం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సిడె. ప్రత్యేకంగా తయారు చేయించిన రథం పొడవైన కట్టెకు చివరన ఉంచిన తొట్లెలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి దేవాలయం చుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణ చేయిస్తారు. ఉత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేస్తుండటంతో అధికారుల పూర్తి భద్రతా చర్యలతో పాటు ఏర్పాటు చేపడుతున్నారు. 22వ తేదీ శనివారం సాయంత్రం అమ్మవారి రథోత్సవం నిర్వహిస్తారు. పూలతో అందంగా ముస్తాబు చేసిన రథంపై అమ్మవారి విగ్రహాన్ని ఉంచి జాతర మైదానంలో లాగుతారు. 23వ తేదీన ప్రత్యేక పూజలు, 24వ తేదీన పూజల అనంతరం సాయంత్రం అమ్మవారి ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

జాతరకు ఏర్పాట్లు పూర్తి..

ఐదు రోజులపాటు జరిగే జాతర బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జాతర మైదానంలో భక్తుల సౌకర్యార్థం అన్నింటా వసతులు కల్పించాం. తాగునీటికి ట్యాంకులు, సౌకర్యవంతంగా పార్కింగ్, ఎప్పటికప్పుడు చెత్త తొలగించే విధంగా చర్యలు చేపట్టాం. భక్తులు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా హకీంపేట నుంచి పోలేపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తైయ్యాయి.

- ఏదుల జయరాములు, చైర్మన్, రాజేందర్‌రెడ్డి మేనేజర్

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

కొడంగల్, ఫిబ్రవరి 19: జిల్లా ఎస్పీ నారాయణరెడ్డితో పాటు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ బుధవారం పోలెపల్లి ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. 21వ తేదీ శుక్రవారం జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సిడే ఉత్సవం రోజున సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఇందుకు గాను భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నారు. సీఎం రాకకు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఎటువంటి ఇబ్బందులు లేని విధంగా భద్రతా ఏర్పాటు చేపట్టాలని, సీఎం విచ్చేసిన క్రమంలో పోలీసులు పూర్తి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి చేపట్టాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్‌రెడ్డితో పాటు దేవస్థాన కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లన్న దర్శనానికి శివస్వాములు

కొడంగల్, ఫిబ్రవరి 19: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల దీక్షలు చేపట్టిన శివస్వాములు బుధవారం శ్రీశైలంలోని మల్లన్న స్వామిని దర్శించుకునేందుకు ఇరుముడులతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని గాడిభావి శివాలంలో శివుడికి పంచామృతాలతో అభిషేకించి, బిల్వార్చన, రుద్రాభిశేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దీక్ష చేపట్టిన శివస్వాములు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శ్రీశైలయాత్రకు తరలివెళ్లారు. ఇరుముడులతో శ్రీశైలానికి తరలి వెళుతున్న శివస్వాములకు భక్తులు పాదపూజలు చేసుకొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

కులకచర్ల, ఫిబ్రవరి 19 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలా ఉపయోగపడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్యకు 60వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, వెంకటయ్య, ఆనందం, నర్సింహ రెడ్డి, హరినాథ్ రెడ్డి, జంగయ్య, వెంకటయ్య, ఎల్లన్న, రాము, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని నిరసన

పరిగి, ఫిబ్రవరి 19: కేంద్ర బడ్జెట్‌ను శ్రామిక వర్గానికి అనుకూలంగా సవరించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య పేర్కొన్నారు. కార్పొరేట్ అనుకూల విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పరిగిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులపై విధించే పన్ను తగ్గించిన కేంద్రం పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వస్తువులపై పెంచిందన్నారు. సంపద సృష్టిస్తున్న ప్రజలు, కార్మికులను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌ను సవరించి విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి హామీ తదితర రంగాలకు నిధుల కేటాయింపు పెంచేంత వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, సత్యయ్య, మహిపాల్‌రెడ్డి, రఘురాం, శేఖర్, మొగులయ్య, చెన్నారెడ్డి, మాంజిల్, నరేశ్ పాల్గొన్నారు.

కేశంపేటలో ముమ్మర తనిఖీలు..

కిరాణ దుకాణంలో సోదాలు చేస్తున్న పోలీసులు

కేశంపేట, ఫిబ్రవరి 19 : కేశంపేట మండల కేంద్రంలో పోలీసులు బుధవారం రాత్రి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ నరహరి పర్యవేక్షణలో ఎస్సైలు రాజ్‌కుమార్, తల కొండపల్లి శ్రీకాంత్, ఆమనగల్లు వెంకటేశ్, కడ్తాల్ శివశంకర వరప్రసాద్ నాలుగు బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హోటళ్లతోపాటు మొబైల్ సెంటర్లల్లో తనిఖీలు చేశారు. హోటళ్లో నాసిరకం వస్తువులు ఏమైనా ఉపయోగిస్తున్నారా? మొబైల్ సెంటర్లల్లో చోరీకి సంబంధించిన మొబైల్స్‌ను విక్రయిస్తున్నారా? తదితర విషయాలపై ఆరా తీశారు. సంగెం-ఎక్లాస్‌ఖాన్‌పేట వెళ్లే దారిలో వాహనాలను తనిఖీ చేశారు. కిరాణ దుకాణాల్లో అక్రమంగా నిల్వ చేసిన 25 లీటర్ల మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు. మద్యం విక్రయించిన ముగ్గురితోపాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం అతిగా సేవించిన ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు

బస్సు ఢీకొని బాలుడు మృతి

బషీరాబాద్, ఫిబ్రవరి 19 : ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శంకర్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని టాకితండాకు చెందిన రాథోడ్ వెంకటేశ్ కొడుకు రాథోడ్ శ్రీరామ్(7) తండాలో రోడ్డు ప్రక్కన నడుచుకుంటూ వెళ్తుండగా తాండూరు నుంచి క్యాద్గీరా గ్రామానికి వెళ్లుతున్న ఆర్టీసీ బస్సు బాలుడిని ఢీ కొందన్నారు. దీంతో బాలుడు తల, ఛాతీ, ఇతర శరీర భాగాలపై తీవ్రగాయాలైయ్యాయి. వెంటనే 108లో తాండూరు మాతా శిశుసంక్షేమ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించేందుకు బయటకు వస్తుండగా బాలుడు మృతి చెందినట్లు పేర్కొన్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా దవఖానకు తర లించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్

బషీరాబాద్, ఫిబ్రవరి 19 : ఉస్మానియా వర్సిటీలో జరిగిన తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్ 14వ ట్రాయాథ్లాన్ (రనింగ్)లో మంతట్టికి చెందిన ప్రణవి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా తండ్రి సురేశ్ మాట్లాడుతూ విజయానికి కారణమైన సోషల్ వెల్ఫేర్ స్కూల్ సెక్రటరీ, ప్రిన్సిపాల్ వర్షిణి, సుజాత, ఇండియన్ కోచ్ నాగ్‌పూర్ రమేశ్, కోచ్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

బషీరాబాద్, ఫిబ్రవరి 19 : కడుపునొప్పి భరించలేక ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన నీళ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన సాగర్(25) గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి చీరతో ఉరేసుకున్నట్లు తెలిపారు. అయితే మృతుడి తల్లి నర్సమ్మ చికిత్స నిమిత్తం తాండూరు దవాఖానకు వెళ్లి అక్కడే ఉందన్నారు. కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకుని గ్రామానికి చేరుకుని చూడగా కొడుకు దూలానికి ఉరేసుకొని కనిపించినట్లు తెలిపిందన్నారు. మృతుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాంబండ దేవాలయ అభివృద్ధికి కృషి

కులకచర్ల, ఫిబ్రవరి 19 : పాంబండ దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నామని పాంబండ దేవాలయ చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో స్వచ్ఛ్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించే మరుగుదొడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శివరాత్రి ఉత్సవాలు, ఉగాది బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకుగాను ఉపాధిహామీ నిధులలో మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కులకచర్ల మార్కెట్ కమిటి చైర్మన్ బీఅఎస్ ఆంజనేయులులతో కలిసి శివరాత్రికి ముస్తాబవుతున్న దేవాలయాన్ని పరిశీలించారు.

శివాజీ ఆశయాలు యువతకు ఆదర్శం

ధారూరు: ఎబ్బనూరులో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

తాండూరు, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు బుధవారం తాండూరు నియోకవర్గంలో వైభవంగా జరిగాయి. తాండూరు పట్టణంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి, భజరంగధళ్, విశ్వహిందూ పరిషత్, హిందూ జనజాగృతి, హిందూవాహిణి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు తాండూరు పట్టణంలోని శ్రీ కాళికాదేవి ఆలయం నుంచి శివాజీ చౌక్‌లోని శివాజీ విగ్రహం (సభ స్థలం) వరకు భారీ శివాజీ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో పెట్టి పార్టీలకు అతీతంగా వందలాది మందితో భారీ శోభయాత్రను నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందన్నారు. దేశానికి శివాజీ చేసిన సేవలు మరవలే వన్నారు. దేశం, ధర్మం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల నేతలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాండూరు రూరల్: ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు మురళీగౌడ్, రాజుగౌడ్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు రఘునాథ్‌రెడ్డి, గనికార్మిక సంఘం చైర్మన్ పండరి,ఉత్తమ్‌చంద్,వడ్డే శ్రీనివాస్, శంశోద్దీన్, శివాజీ యువజన సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు

కొడంగల్: శివాజీ మహారాజ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శంగా నిలిచాయని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్, మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ సర్పంచ్ అంజి, యువసేన నాయకులు విజయ్, మధు, వెంకటయ్య, మోహన్,నర్సిములు, దస్తప్ప, రఘువర్ధన్, శివకుమార్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల యాదగిరి, ఎరస్‌పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: నేటి యువత శివాజీని ఆదర్శంగాతీసుకోవాలని రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం ధారూరు మండల పరిధిలోని ఏబ్బనూరు గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మాన్‌సింగ్, హన్మంత్‌రెడ్డి, శివాజీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

పరిగి: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం పరిగి పట్టణంలో శివాజీ మహారాజ్ శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన వీధులగుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సోమ రమేష్‌కుమార్, కార్యదర్శి నాగేశ్వర్, అభి రాం, నర్సింహా, ఆకారపు రాజు, పెంటయ్యగుప పాల్గొన్నారు.

పూడూరు: యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ తెలిపారు. బుధవారం పూడూరు మండలం కంకల్, చన్గోముల్, కడ్మూర్,అంగడి చిట్టంపల్లి, మన్నెగూడ, సోమన్‌గుర్తి, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంతో పాటు, కోటమర్పల్లి, పట్లూర్, కొంషట్‌పల్లి, పంచలింగాల్, దామస్తాపూర్, గుండ్లమర్పల్లి, సిరిపురం, కల్‌కోడా, ఘనాపూర్, బూచన్‌పల్లి తదితర గ్రామాల్లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్పల్లిలో శివాజీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి యువజన సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కులకచర్ల: మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో ఛత్రపతి జయంతి వేడుకలు శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కులకచర్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మిఆనంద్, నాయకులు అనంతయ్య, భీమయ్య, కేశవులు, నర్సింలు, గోపాల్, ఆంజనేయులు, సాయి, దత్తు, నవీన్, శ్రీకాంత్, యాదయ్య, శివాజీ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బషీరాబాద్: మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పెద్దలు నేటి యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్రచారి, రఘు పూత్రవే యువజన సంఘాల నాయకులు ప్రశాంత్, లక్ష్మణ్, విష్ణు, రాజు, మహేశ్, రాజన్న, దీపక్, అర్వింద్, పాల్గొన్నారు.

వికారాబాద్: వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ర్యాలీ తీశారు. అభిమానులు ఛత్రపతి శివాజీ వేషాధారణతో గుర్రంపై ర్యాలీలో పాల్గొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజుల శివాజీ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. వారితో పాటు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాండూరు: శివాజీ శోభాయాత్రలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కొడంగల్: ఉడిమేశ్వరం గ్రామంలో శివాజీ విగ్రహం ఎదుట నివాళి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య ..

పరిగి, ఫిబ్రవరి 19:అప్పులబాధ భరించలేక గిరిజన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నజీరాబాద్‌తాండలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నజీరాబాద్‌తాండకు చెందిన బాల్య-భారతి దంపతులకు రెండున్నర ఎకరాల భూమి ఉండగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయంతోపాటు కూతుళ్ల పెండ్లిళ్లకు చేసిన అప్పులు తీర్చలేక భారతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఓ ప్రైవేటు ఫైనాన్స్‌లో రూ.5లక్షలు హోం లోన్, ఇతరుల వద్ద రూ.5లక్షల వరకు అప్పులు తీసుకున్నారు. వారికి ఇరువురు కూతుళ్లుండగా వారి పెండ్లిళ్లు, వ్యవసాయం కోసం ఈ అప్పులు తీర్చలేక భారతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఓ ప్రైవేటు ఫైనాన్స్‌లో రూ.5లక్షలు హోం లోన్, ఇతరుల వద్ద రూ.5లక్షల వరకు అప్పులు తీసుకున్నారు. వారికి ఇరువురు కూతుళ్లుండగా వారి పెండ్లిళ్లు, వ్యవసాయం కోసం ఈ అప్పులు తీర్చలేక భారతి మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. తండాలో అందరు తుల్జాభవాని మాత పూజలు నిర్వహించగా భారతి కుటుంబం వారు చేయలేదు. వారి మరిది ఇంట్లో పం డుగ చేయడంతో కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లారు. మంగళవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిన భారతి తమ పొలం దగ్గర కరెంటు టవర్‌కు ఉరి వేసుకొని మృతి చెందింది. పక్కనే పురుగుల మందు డబ్బా పడి ఉన్నది. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

కులకచర్ల, ఫిబ్రవరి 19 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం భోజనశాల, హాస్టల్ వసతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

పరిగి, ఫిబ్రవరి 19: 33 కేవీ విద్యుత్ కొత్త లైన్ ఏర్పాటు పనుల వల్ల 20వ తేదీ గురువారం పరిగి మున్సిపాలిటీతోపాటు రంగంపల్లి, షాండేపూర్, రూప్‌ఖాన్‌పేట్, గడిసింగాపూర్, హీర్యానాయక్‌తాండ, భోజ్యనాయక్‌తాండ, మల్కాయ్‌పేట్‌తండా, చిగురాల్‌పల్లి, మిట్టకోడూర్, లక్నాపూర్, ఇబ్రహీంపూర్, ఇబ్రహీంపూర్‌తండా, గోవిందాపూర్‌తండా, 24 గంటల ఫీడర్ అన్నపూర్ణ రైస్‌మిల్, లక్ష్మీనర్సింహా కాటన్ మిల్, బాయిలర్ మిల్, డాంబర్ మిల్‌లకు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client MOHAMMED ABDUL KHADER, S/o. Mohammed Raheem, R/o. Musheerabad, Hyderabad entered into an agreement with SHASHI KANT, S/o.R.Nanak Ram, R/o H.No 21-6-55. Ghansibazar. Hyderabad to purchase the Open Plot No. 57 North Part, 100 Sq.Yds, and 58 South Part, 100 Sq.Yds totally admeasuring 200 Sq.Yds in Survey No.133, Situated at Abdullapur Village. Abdullapurmet Mandal, RR District and paid sufficient amount as advance.

If any person/s have any objections, for the above transaction may approach the under signed with relevant documents within week days hereof. Failing which my client Will proceed to complete the sale transaction.

Sd/- K. GOVARDHAN REDDY
ADVOCATE
H.No.1-6-430/1, Zamistanpur.
Musheerabad. Hyderabad-500020.
Phone: 9848138076

మహిళలు స్వయం ఉపాధి పొందాలి

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఫిబ్రవరి 19: మహిళలు ఆర్థికంగా ఎది గేందుకు కుట్టు మిషన్లలతో స్వయం ఉపాధి పొందాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. బుధవారం వికా రాబాద్